సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 2 | అక్టోబర్ | 2024 | పేజీలు : 12



వరంగల్ కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై

# నిషేధం

వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా



3 లో



# పూల జాతర



- నేటి నుంచి ఊరూరా పూల సంబురం
- ఆడ బిడ్డల పండుగ బతుకమ్మ
- ఎంగిలి పూలతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగింపు
- ఆట పాటలతో సందడి చేయనున్న మహిళలు, యువతులు
- తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 01, పూల పండగ రానే వచ్చింది. తెలంగాణ లో మహిళలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగల్లో ప్రధానమైన బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మ పండుగలో ఇమడి ఉంటుంది. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగను తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర పండుగగా ప్రకటించారు. దసరా కు ముందుగా వచ్చే ఈ పండుగను గౌరి పండుగ, సద్దుల పండుగ, పూల పండుగగా కూడా పిలుస్తారు. మహాలయ మిగతా 2లో..

## ఇసుక ట్రాక్టర్లా.. మజాకా!

- పగలంతా రెస్ట్.. రాత్రి రేసు గుర్రాలు
- దారి లేకున్నా దారి చేస్తాయి..
- ఉన్న తారు రోడ్లను ధ్వంసం చేస్తాయి..



2 లో



2 లో

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు

## విస్తృత ఏర్పాట్లు చేయండి

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం

- వినయ్ భాస్కర్ రాజకీయ నేపథ్యం కబ్జాలు, వసూళ్లు, గుండాగిరి
- పదేళ్లలో కలలు కన్న చరిత్ర నీది... పది నెలల్లో పడి లేచిన కెరటంలా అభివృద్ధి చేసిన చరిత్ర నాది
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



2 లో

# పూల జాతర

మొదటి పేజీ తరువాయి..

అమావాస్య అయిన బుధవారం మొదలయ్యే బతుకమ్మ సంబురాలు సద్దుల తో ముగిస్తాయి. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో రకరకాల పండి పంటలతో గౌరీ దేవిని పూజించడం అనవాయితీ. ఆడపడుచులం దరూ ఒక్క చోట చేరి, ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడి పాడతారు. తరువాత వాటిని దగ్గరలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తారు. నేడు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలయ్యే వేడుకలు సద్దుల బతుకమ్మ తో ముగుస్తాయి.

### ఆడబిడ్డల పండుగ బతుకమ్మ ...

బతుకమ్మ అంటే పూలతో కూడిన అమరిక అని అర్థం. వివిధ రకాల పూలతో కొన్ని వరుసలు పేరస్తారు.మధ్యలో పసుపుతో గౌరమ్మను చేస్తారు. గౌరమ్మను కొందరు దుర్గామాతగా కొలుస్తారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా తొలి రోజు ఎంగిలి పూలు, రెండో రోజు అ టుకలు, మూడో రోజు ముద్ద పప్పు, నాలుగో రోజు నాన బియ్యం, ఐదో రోజు అట్ల, ఆరో రోజు అలిగిన , ఏడో రోజు వేపకాయల, ఎనోమిదో రోజు వెన్న ముద్దల, తొమ్మది రోజు సద్దుల బతుకమ్మ పేరిట ఉత్సవాలు నిర్వహిస్తారు.

## ఇసుక ట్రాక్టర్లా.. మజాకా!



మరిపెడ,అక్టోబర్ 01,మేజర్ న్యూస్(సూర్య):ఇసుక ట్రాక్టర్లు అంటే మామూలుగా ఉండదు మరీ.. అక్రమార్కులకు దోచి పెడతాయి.. సక్రమార్కుల ఆస్తులకు తూట్లు పొడుస్తాయి.. వారి అక్రమ దందాలకు అధిక లోడు.. ఓవర్ స్పీడు, ఇష్టానుసారంగా డ్రైవింగ్ వెరసి నేడు గ్రామీణ రహదారులు డొంకల వలె మారుతున్నాయి. ఛాన్సు పోతే మళ్లీరాదు అనుకుని రేయింబవళ్లు ఇష్టారాజ్యంగా మరిపెడ మండలంలోని ఆకేరు వాగు పరివాహకం తేజావత్ తండా సమీపం నుంచి ఇసుక రవాణా జరుగుతుంది. పగలంతా రెస్ట్ తీసుకుని.. రాత్రి అయ్యిందంటే చాలు రేసు గుర్రాల కన్నా వేగంగా ట్రాక్టర్లు వాగు వైపు పరుగులు పెడుతుంటాయి.దీంతో చుట్టుపక్కల తండా వాసులకు నిద్ర ఇబ్బందులు, రాత్రుల్లు వాహనదారులకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు.ఈ ట్రాక్టర్ల ధాటికి బీటీ రోడ్లు సైతం మోయలేక సగానికి పైగా ధ్వంసమవుతున్నాయి.టైర్లు అరిగినా.. పగిలినా..రోడ్లు గుంతలైనా ఇసుకాసురులు మాత్రం వారి దందాను యథేచ్ఛగా కొనసాగిస్తూ కాసులు దండుకుంటున్నట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. సార్లు ఇప్పటికైనా స్పందించి ఇసుక రవాణా అటుఉంచి ప్రభుత్వ ఆస్తులు,తండాలకు వెళ్లే దారులను పరిరక్షించాలని గిరిజనులు కోరుతున్నారు.

## కొండా సురేఖ పై అసభ్యకర పోస్టు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



కాశిబుగ్గ ,అక్టోబర్ 01, మేజర్ న్యూస్: వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మహేష్ మాట్లాడుతూ సభ్యత సంస్కారం మరిచి బీసీ మంత్రి కొండా సురేఖ పై అసభ్యకర మైన పోస్ట్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మహిళా నాయకులే లక్ష్యంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పనిచేస్తుందని దాన్ని తెర వెనుక నడిపిస్తున్నది కేటీఆర్, హరీష్ రావు అని అన్నారు. సీతక్క జిహెచ్ఎంసి మేయర్ పై (ట్రోల్) చేసిన బిఆర్ఎస్ నాయకులు నేడు కొండా సురేఖ పై అసభ్యకర పోస్టులు పెట్టడం దారుణం అన్నారు కాంగ్రెస్ మహిళా నేతల్ని టార్గెట్ చేస్తూ అసభ్యకర పోస్టులు పెడుతున్న బిఆర్ఎస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు మహిళల గౌరవాన్ని కాపాడేలా ప్రతిపక్ష నాయకులు వ్యవహరించాలని లేనియెడల రానున్న రోజుల్లో మహిళలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అడుప మహేష్ ఘాటుగా హెచ్చరించారు.

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు

# విస్తృత ఏర్పాట్లు చేయండి



వరంగల్ ప్రతినిధి,అక్టోబర్1 సూర్య ; బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండ సురేఖ అధికారులను ఆదేశిం చారు.మంగళవారం ఉర్స్, కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ,దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.నగర మేయర్ గుండు సుధారాణి,నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్థ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటారని వారి సౌకర్యార్థం పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు.బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని,లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణ,అల్లర్లు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు,సిసి కెమెరాల అందుబాటులో ఉంచా లన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవం తం చేయాలని బల్ది యా కమిషనర్ ఆయా విభా గాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరి గిందని తెలిపారు.మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కార్పోరేటర్లు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్,గుండు పూర్ణచందర్, మధుసూదన్ రాం మూర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 01, మేజర్ న్యూస్: నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల లో కలలు కన్న చరిత్ర నీది అని పది నెలల్లో పడి లేచిన కెరటంలా అభివృద్ధి చేసిన చరిత్ర నాది అన్నారు. బీసి ఐక్యత అంటున్న నువ్వు నీ చుట్టూ ఒక్కరన్న బీసీ లను ఎదగనిచ్చావాఅని ప్రశ్నించారు. నీ వెంట ఉన్న పుప్పాల ప్రభాకర్, సాంబయ్య లను ఎంత అనగదొక్కావో మాకు తెలువదా అని పేర్కొన్నారు. నేను రెడ్డి అయిన నా చుట్టూ మొత్తం బీసీ నేతలే ఉంటారు చూడు అన్నారు. అవును నేను ఆస్ట్రేలియా పర్యటనకు పోయిన అక్కడ 10 ఏళ్ల తెలంగాణ ఉత్సవాలకు నాకు ఆహ్వానం వస్తే కుటుంబంతో పోయిన మాట వాస్తవమే అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు నన్ను ఆహ్వానించింది నీ కవితక్క, మాజీ శిష్యుడు, నీ బాధితుడు కొరబోయిన విజయ్ అని అన్నారు.నువ్వు గోడకు ఉన్న దాన్ని తీసావ్ అంటున్నావ్ నేను తీస్తే నువ్వు మళ్లీ మద్రాస్ కి పోవాలి బిడ్డా గుర్తుంచుకో,నీ రాజకీయ నేపథ్యం కబ్జాలు, వసూళ్లు, గుండాగిరి అని పేర్కొన్నారు. ఇదే నీకు నేను ఇచ్చే చివరి సమాధానమన్నారు. కడుపు మండిన వాళ్ల కంటే పెద్ద గుండా ఎవరు ఉండరని, తీరు మార్చుకో, కబ్జాలు చేసిన భూములను తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. నీ వ్యక్తిగత జీవితం దెబ్బ కొట్టుకోవద్దని చూస్తున్న, నా ఫోన్ తెరిస్తే నీ బ్రతుకు శంకరగిరి మాన్యాలే గుర్తుపెట్టుకోవాలన్నారు. నా సహనాన్ని పరిక్షించకు, నేను నోరు విప్పితే నీ పార్టీలో నిన్ను ఉంచారన్నారు.వినయ్ అండ్ కో టీం ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని తెలిపారు. నా దగ్గర ప్రత్యక్ష ఆధారాలు ఉన్నాయని, మీరు ఎవరిని ఎక్కడ బెదిరింపు చేశారో, ఎవరి భూములను లాక్కున్నారో అన్ని ఉన్నాయని పేర్కొన్నారు. 25 శాతపనులను మీరు చేస్తే 75 శాతం పనులను నిధులు సమకూర్చి, కాళోజీ కళాక్షేత్రం పూర్తి చేసినట్లు చెప్పారు.నేను మీరు చేసిన కొద్దోగొప్పో పనులను చెప్తున్నా, అసలు ఏమి చేయని నయీమ్ నగర్ బ్రిడ్జి పనులను నేను చేసిన అని చెప్పుకోవడం నీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. నువ్వు నాకు 48 గంటలు ఇవ్వడం కాదు, నేనే 12 గంటలలో పూర్తి ఆధారాలతో మీడియా ముఖంగా నిరూపిస్తున్నట్లు తెలిపారు. గతంలో నీ అనుచరులే పెద్దమ్మ గడ్డ స్మశాన వాటికను కులిస్తే నువ్వు చోద్యం చూసావని కానీ నేను పెద్దమ్మగడ్డ స్మశాన వాటిక కూల్చివేసిన దోషులపై కేసు నమోదు చేయించినట్లు చెప్పారు. మరి పెద్దమ్మ గడ్డ బాధితులకు ఆ రోజు నువ్వు ఏమి చేశావ్ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.అన్న పేరుతో రాజకీయ పబ్బం గడిపిన నీచ చరిత్ర వినయ్ భాస్కర్ ది అన్నారు. ఏనుగు రాకేష్ రెడ్డి ఇంకా నిన్ను వినయ్ తిట్టిన, నువ్వు వినయ్ ని తిట్టిన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. నువ్వు నాకు సమాధానం చెప్పే అర్హత, అనుభవం లేదన్నారు. నీ సొంత గడ్డ వడ్డేపల్లిలో మీ పనితనం ఎంతో నా అభివృద్ధి ఏంటో అడుగు, నీ కన్న ఎక్కువ సార్లు వడ్డేపల్లిలో పర్యటన చేసినట్లు తెలిపారు.అభివృద్ధి కోసం వచ్చిన నిధులను నీ కమిషన్ ల కకృతి కోసం లాప్స్ అయ్యేదాక ఉన్న దద్దమ్మవు మంచి మనుషులైన రంగారావు, ధర్మారావు, సత్యనారాయణ పేర్లను పలికి అపవిత్రం చేస్తున్నామని పేర్కొన్నారు.నగరంలో ఒక్కరితో అయిన చెప్పించగలవా నేను కానీ మా నాయకులు కానీ నీ శిలాఫలకాలను ధ్వంసం చేసినట్లు, నాకు వ్యాపారాలు లేవు, ప్రజల అభ్యున్నతే నా వ్యాపారం, నా రాజకీయమే పేద ప్రజల శ్రేయస్సు అన్నారు.

సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ ఖాన్, గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, సయ్యద్ రజాలి, పోతుల శ్రీమాన్, అంకుష్ అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకట ,రాజ్ కుమర్, సీనియర్ నాయకులు రాంప్రసాద్, నల్ల సత్యనారాయణ తౌటం రవీందర్, రహీమున్నిస్సా బేగం, కొలిపాక సతీష్, బంక సంపత్ యాదవ్, ఖుర్షీద్, డివిజన్ అధ్యక్షులు ఎస్. కుమార్ యాదవ్, ఏ. శివాజీ, మొహమ్మద్ జాఫర్, బి. శ్రీధర్ యాదవ్, తాళ్ళపల్లి సుధాకర్, నాయకులు బొంత సారంగం, చీకట్ ఆనంద్, క్రాంతి భరత్, వడ్డేపల్లి రవీందర్, కోన శ్రీకర్, నిఖిల్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### పచ్చదనం పరిశుభ్రత నిరంతరాయంగా కొనసాగించాలి

### స్వచ్చతా హి సేవా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### చెల్పూర్ లో స్వచ్ఛతాహి ర్యాలీ మానవహారం

### కార్యక్రమంలో మొక్కలు నాటిన కలెక్టర్

గణపురం అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పరిశుభ్రత ఒక మహోన్నత కార్యక్రమమని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో భాగంగా మండలంలోని చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా 2024 పక్ష ఉత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం నుండి జడ్.పి.హెచ్.ఎస్



పాఠశాల వరకు స్వచ్ఛతపై పాఠశాలల విద్యార్థులతోభారీ అవగాహన ర్యాలీ,మానవహారం నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి



సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణం సృష్టించడమేనని అన్నారు. గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించగలరని కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాలీ సమయంలో 'స్వచ్ఛత కోసం స్మార్ట్ కార్యాచరణ' వంటి నినాదాలతో ప్రజలలో పరిశుభ్రత పట్ల చైతన్యం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాద్యతగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలల్లో ప్రజలు పరిశుభ్రతపై మరింత శ్రద్ధ పెట్టేలా మారుతుందని, ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరి సహకారం అత్యంత అవసరమని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని




తగ్గించాలని సూచించారు. ప్రతి కుటుంబం తప్పని సరిగా మరుగుదొడ్డి వినియోగించాలని తెలిపారు. ఆరుబయట మల, మూత్ర విసర్జన చేయడం సామూహిక నేరమని ఆయన పేర్కొన్నారు. ఆరుబయట మల విసర్జన చేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతాయని తద్వారా అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతారని అన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు పరిశుభ్రత పాటించే విధంగా తెలియచేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా వారి అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ, డిఆర్డిఓ అవినాష్, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రారంభానికి నోచుకోని

## ఆరోగ్య కేంద్రం

### 1,47లక్షలతో నిర్మాణం... కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

### అధికారులకు పట్టని ప్రజారోగ్యం



కురవి,అక్టోబర్1,మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలంలోని బలపాల గ్రామంలో ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది.నూతన ఆరోగ్య కేంద్రంలోకి మార్చండి మహా ప్రభో అంటూ ప్రజలు వేడుకుంటున్నారు. శిథిలావస్థలో ఉన్న ఆస్పత్రి భవనం కు గత ప్రభుత్వం లో నూతనంగా 1కోటి,47 లక్షలతో ఆరోగ్య కేంద్రం ను నిర్మాణం చేపట్టి సంవత్సరం కావొస్తుంది.నిర్మాణం పూర్తి అయిన భవనం లోకి మార్చటానికి అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనం లో నే వైద్య సేవలు అందిస్తున్నారు.అది ఎపుడు కులుతుందో నని భయబ్రాంతులకు గురౌతున్నారు.కలెక్టర్,అదనపు కలెక్టర్ లు ఇటీవల శిథిలావస్థలో ఉన్న ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ లు చేశారు. ఆస్పత్రిలో రోగుల ఇబ్బందులను గమనించిన కలెక్టర్ నిర్మాణం పూర్తయిన నూతన ఆరోగ్య భవనం లోకి త్వరితగతిన మార్చమని ఆదేశాలు జారీచేశారు.వైద్య ధికారిని మాత్రం కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నా రాని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సకల సౌకర్యాలతో నిర్మించిన ఆస్పత్రి ప్రారంభం ఐతే ఎంతో మంది పేద,మధ్య ప్రజలకు వైద్యం తో పాటు పరీక్షలు అందుబాటులో కి వస్తాయి.దీంతో ప్రైవేటు లో వైద్యం చేయించుకోలేని వారికి భరోసా గా నిలిచేది. ఇప్పటికే ప్రజలు జ్వరాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ లు స్పందించి ఆస్పత్రి ని త్వరగా ప్రారంభించాలని ప్రజలుకోరుతున్నారు.

---

### ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి

## విజయవంతం చేసేందుకు సహకరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 01 మేజర్ న్యూస్: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బ్యాంకర్లతో 2024-25 మొదటి త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ మీటింగ్ (డీసీసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. కలెక్టర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు నెలలు బ్యాంకర్లు ప్రజలకు ఎలాంటి సహకారాలు అందించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (24 -25) రూ. 6642.62 కోట్ల రూపాయలను లక్ష్యంగా ఎంచుకోగా ఏప్రిల్ నుండి జూన్ వరకు రూ.2261.85 కోట్లను రుణాల రూపంలో ఇచ్చారని, 34.08 శాతం లక్ష్యాన్ని సాధించామని ఎల్డీఎం హావేలి రాజు వివరించారు. పీఎం సన్నిధి పథకంలో భాగంగా ఇప్పటివరకు 57,212 మంది వీధి వ్యాపారులకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. పంట రుణాలకు గాను 1802.08 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా జూన్ వరకు 351.16 కోట్ల రూపాయలు అందించారని వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ. 988.84 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 541.51 కోట్లు, ప్రాధాన్యత ఉన్న



రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 1586.91 కోట్లు అందించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 318.49 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు డి ఆర్ హెచ్ మహేష్, ఆర్బీఐ ఏజీఎం పల్లవి, నాబార్డ్ ఏజీఎం రవి , డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, వ్యవసాయ అధికారి ,ఇండస్ట్రియల్ అధికారి సల్మాన్ రాజ్, పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

### వరంగల్ కమిషనరేట్ పరిధిలో

### డీజే వినియోగంపై నిషేధం

### వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 01, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా ప్రజలు, ముఖ్యం గా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణం తో ఇకపై వరంగల్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డి. జే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

## మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణకు ప్రభుత్వం కృషి

**చిరుధాన్యాలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించిన కలెక్టర్**



గణపురం అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణకు ప్రభుత్వం సహకరిస్తుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన  మిల్లెట్ (చిరుధాన్యాల) ప్రాసెసింగ్ యూనిట్ ను ఆయన పరిశీలించారు. మహిళా గ్రామ సమాఖ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పునః ప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.  ఈ సందర్భంగా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ లోని యంత్రాలను పరిశీలించి, చిరు ధాన్యాలతో చేసిన ఆహారాలను రుచి చూశారు.   చాలా బావుందని మహిళా సమాఖ్య సభ్యులను అభినందించారు.  ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెల్పూరులో ఏర్పాటు చేసిన మహిళా మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పునః ప్రారంభించాలని తెలిపారు. 65 లక్షల  వ్యయంతో యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ కు మంచి పేరు ప్రఖ్యాతులు రావాలని ఆయన అన్నారు.  ప్రస్తుత మార్కెట్ లో మిల్లెట్ లకు మంచి డిమాండ్ ఉందని మిల్లెట్ల ద్వారా చేసిన తిను బండారాలను మార్కెట్ లో విక్రయించొచ్చని తెలిపారు. ప్రభుత్వం తరపున మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణకు  సహకారం అందిస్తామని తెలిపారు. మిల్లెట్ యూనిట్ ద్వారా తయారు చేయబడిన ఆహార వస్తువులు జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు,  మహిళా శక్తి కాంటీన్లకు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.  మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని డిఆర్డీఓకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు,  డిఆర్డీఓ అవినాష్, డిపిఎం రవి,ఎస్బిఎం కోఆర్డినేటర్లు వెంకటేష్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం

# వివరాలు పక్కాగా సేకరించాలి

**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి**

**రెండు పడక గదులు పంపిణీ చేయాలి**

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, హౌసింగ్,**

**సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1,మేజర్ న్యూస్(సూర్య): ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం లోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు






తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. ఈ  సమావేశం లో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు , ఏడిఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి , జెడ్పిసిఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కృష్ణవేణి, డీటీసీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు మన సమాజానికి అమూల్యమైన సంపద

**వారి హక్కులను గౌరవించడం మన భాధ్యత**

**జిల్లా అదనపు కలెక్టర్  సంపత్ రావు**

ములుగు సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 01, మేజర్ న్యూస్: మహిళ, శిశు, దివ్యాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో జిల్లా సంక్షేమ అధికారి కె. శిరీష  అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లోని ఆడిటోరియం లో 'అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా వృద్ధులకు  సంరక్షణ బలోపేతం చేయడం మరియు మద్దతు యొక్క వ్యవస్థల ప్రాముఖ్యత అనే నేపథ్యంతో ప్రభుత్వం నిర్వహించిన అవగాహన, వినోదాల వారం లో భాగంగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష  మాట్లాడుతూ వయోవృద్ధులు అంటే మన సమాజం అనే మహా వృక్షానికి బీజాలు అని, అలాంటి వయో వృద్ధులను సంరక్షించడం, వారి పైన ప్రేమ చూపడం ప్రతీ ఒక్కరూ భాధ్యతగా భావించాలని అన్నారు. అనంతరం మహిళ, శిశువు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ  తరపున వయో వృద్ధుల సంక్షేమానికి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)  సంపత్ రావు మాట్లాడుతూ వయో వృద్ధులు మన సమాజానికి అమూల్యమైన సంపద అని,వారి హక్కులను గౌరవించడం మన భాధ్యత అని అన్నారు.  వయో వృద్ధుల పట్ల సమాజం లో ఉన్న నిర్లక్ష్య పూరితమైన రకమైన భావ జాలాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం వయోవృద్ధులు సంరక్షణ చట్టాన్ని 2007 సంవత్సరంలో తీసుక వచ్చిందని చెప్పారు. కాలానుగుణంగా వచ్చే మార్పుల ఆధారంగా 2011 మరియు 2022 లలో ఈ చట్టాన్ని మరింత కఠినంగా సవరించడం జరిగిందని అన్నారు. ప్రతీ బిడ్డ తమ తల్లి, తండ్రుల ఆస్తులకు మాత్రమే వారసులు కాదని, వారి ఆలనా పాలనా చూడటంలో కూడా వారసత్వపు హక్కును కలిగి ఉంటారని



తెలిపారు.అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ 5జి యుగం లో మనిషి రోబోలా మారి తనకు అసలు మనస్సు ఉన్నదనే విషయాన్ని మార్చిపోతున్నార ని పేర్కొన్నారు. సమాజంలో వయో వృద్ధులకు సరైన ఆనందం దక్కాలంటే వారికి తమ కన్న బిడ్డల నుండి ప్రేమ పూర్వకమైన పలకరింపు, వారి ఆరోగ్యం పై శ్రద్ధ చూపడం చాలా ముఖ్యం అని అన్నారు. తల్లితండ్రుల నుండి ఆస్తి ని లాక్కొని వారిని పట్టించుకోని వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్  ఈ మధ్యే ఆదేశించినట్లుగా తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం ద్వారా అందించిన సలహాలు, సూచనలు అన్నీ తప్పకుండా పాటిస్తామని,  కలెక్టర్ దృష్టికి తీసుక వెళ్ళి వారు కోరిన సౌకర్యాలు కూడా తప్పకుండా కల్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో వృద్ధులకు ఒక ప్రత్యేక వెల్ నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రం లో రీక్రియేషనల్ క్లబ్ ఏర్పాటు చేయాలని,సుదూర ప్రాంతాల నుండి వివిధ కార్యక్రమాల కొరకు జిల్లా కేంద్రానికి వస్తున్న వయో వృద్ధులకొరకు జిల్లా కేంద్రం లో వెయిటింగ్ హాల్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కస్తూర్బాగాంధీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలుసామ్రాజ్యం మాట్లాడుతూవృద్ధులు తమ పిల్లల పై ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోవడం బాధాకరం. వారు ఎంత మూగ వేదన అనుభవిస్తున్నప్పటినీ వారు తమ పిల్లల పరువు ప్రతిష్టల గురించి మాత్రమే ఆలోచిస్తున్నారని చెప్పారు. చాలా సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా మా సంస్థ తరపున దాదాపు 60 మంది వృద్ధులకు సేవలను అందించడం జరుగుతుందన్నారు.అనంతరం విశ్రాంత ఉపాధ్యాయిని  లక్ష్మీ కాంతమ్మ మాట్లాడుతూకొడుకులు , కోడళ్ళు ఎవరైనా సరే అత్తమామలను కూడా తమ స్వంత తల్లితండ్రుల లాగే చూసుకున్నట్లైతే సమాజంలో వయో వృద్ధులకు ఎలాంటి సమస్యలు ఉండవని పేర్కొన్నారు.పిల్లలను సత్ప్రవర్తనతో పెంచితే ఏ ఓల్ ఏజ్ హోమ్ లతో పనిలేదు అన్నారు. జిల్లా వైద్య అధికారి అల్లెం అప్పయ్య  మాట్లాడుతూ ఈ సమావేశం లో వయోవృద్ధులు సూచించిన విధంగా జిల్లా లోని అన్ని ఆస్పత్రులలో వారికి ప్రత్యేక సేవలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రం లోని ఏరియా ఆస్పత్రిలో వెల్ నెస్ సెంటర్ ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన వయోవృద్ధుల సంక్షేమ చట్టం - 2007 లోని మౌళికాంశాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం వయో వృద్ధుల సంక్షేమం కొరకు పని చేస్తున్న వివిధ సంఘాల నాయకులను శాలువాతో సన్మానించారు.చివరగా వయో వృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# వయోవృద్ధులకు అందుబాటులోకి డే కేర్ సెంటర్

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి,అక్టోబర్ 01, మేజర్ న్యూస్: వయోవృద్ధుల సంక్షేమంలో భాగంగా డే కేర్ సెంటర్ ను అందుబాటులోకి తీసుక వచ్చినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధుల కోసం హనుమకొండలోని జిల్లా పరిషత్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లోని ఫిజియోథెరపీ యూనిట్ తోపాటు వసతులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జడ్పీ హాలులో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతిని వెలిగించి ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన



సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధులకు అందుబాటులోకి 20 రోజుల్లో డే కేర్ సెంటర్ ఏర్పాటు కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. డే కేర్ సెంటర్ లో వయోవృద్ధులకు ఫిజియోథెరపీ సేవలు, లైబ్రరీ, ఆట వస్తువులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. డే కేర్ సెంటర్‌ను వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రిబ్యునళ్ల ద్వారా కేసుల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వయోవృద్ధులకు సంబంధించిన కేసులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డే కేర్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి రాజమణి మాట్లాడుతూ హనుమకొండ, పరకాల డివిజన్ల పరిధిలో నిరాధారణకు గురైన వృద్ధుల ఫిర్యాదుల పరిష్కారం కోసం రెండు ట్రిబ్యునళ్లు పని చేస్తున్నాయని తెలిపారు. వయోవృద్ధులకు గుర్తింపు కార్డులను అందజేసినట్లు పేర్కొన్నారు. వయోవృద్ధుల అవసరాల కోసం చేయూత అంబులెన్స్ ను అందుబాటులో ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు దామెర నర్సయ్య మాట్లాడుతూ వయో వృద్ధులకు డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేక ఓపీ సదుపాయాన్ని కొనసాగించాలని కోరారు. జడ్పీ సీఈవో విద్యాలత మాట్లాడుతూ పెద్దల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవ మర్యాదలు పాటించాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమంలో భాగంగా కొద్ది రోజుల్లోనే డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రారంభమయ్యే విధంగా కలెక్టర్ కృషి చేశారని, అందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధులకు వృద్ధాప్యం శాపం కాకూడదని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న కన్నవారిని ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. వయో వృద్ధులను సంతోషంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వారి పిల్లలదేనని



పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధులకు వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలను గురించి ఈ సందర్భంగా వివరించారు. వయో వృద్ధులకు సంబంధించిన వివిధ హక్కులు, సదుపాయాలు, వైద్య సేవల గురించి తేరాల యుగేందర్, విశ్రాంత ప్రొఫెసర్ విజయలక్ష్మి, డాక్టర్ చంద్రమౌళి, తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులను కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో రాజేందర్, వాసుదేవా చారి,డాక్టర్ చంద్రమౌళి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, సిడిపిఓ విశ్వజ, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రాధాన్యత రంగాలకు రుణాలు

## రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అర్బన్, అక్టోబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.మంగళవారం ,జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన రుణాలు మంజూరు, రుణాలు రెన్యూవల్, తదితర అంశాలపై బ్యాంకర్ లతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగి రుణాలు అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. రుణ లక్ష్య సాధనలో బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. రైతు వేదికలో ప్రతి నెల సమావేశాలు నిర్వహించి, రుణ ప్రగతి సాధించేందుకు మండల వ్యవసాయ అధికారులు కృషి చేయాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలు, మహిళా శక్తి రుణ లక్ష్య సాధన 120 శాతంగా ఉండాలని సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో డీఆర్డీఓ వసంత, ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డిఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, ఇతర బ్యాంకు అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# వయోవృద్ధులకు వయసుతో సంబంధం లేకుండా

# నచ్చినట్లుగా జీవించే హక్కు ఉంది

## పిల్లలు తల్లిదండ్రులకు ప్రేమ , అప్యాయతలను పంచాలి

## జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్: వయోవృద్ధులకు వయస్సు అనేది ఉండదని వయసుతో సంబంధం లేకుండా నచ్చినట్లుగా జీవించే హక్కు వారికి ఉందని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం జిల్లాలోని షామీర్ పేట్ లోని పసరమడ్ల రోడ్డు నందు గల రుద్రమదేవి వృద్ధాశ్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధులు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా, రుద్రమదేవి ఓల్ ఏజ్ హోం ఫౌండర్ సుగుణమ్మ ముఖ్య అతిథికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఈ వృద్ధాశ్రమం నడుస్తుందని, ఈ ఆశ్రమం 100 నుండి 130 పడకలు ఉన్న ఈ ఆశ్రమం ల్లో 15 నుండి 30 మంది వరకు వృద్ధులు ఉంటున్నారన్నారు.ఆశ్రమ వృద్ధులందరూ చాలా చక్కగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారని, వారికి శుభాకాంక్షలు తెలిపారు.వయో వృద్ధులకు వయసు అనేది ఉండదని, వయసుతో సంబంధం లేకుండా నచ్చినట్లు జీవించే హక్కు వారికి ఉందని, పిల్లలు తల్లిదండ్రులకు ప్రేమ, ఆప్యాయతలను వారికి పంచాలని, వారిని సరిగా చూసుకోవాలన్నారు. 'తల్లిదండ్రులు వయో వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం – 2007' ప్రకారం వయోవృద్ధుల ఆరోగ్యం, వారి బాగోగులను వారసులు తప్పని సరిగా






చూసుకోవాలన్నారు .ఈ చట్టంపై ప్రజలకు అవగాహన పెంచాలని, అలాగే మండల ఐసీడీఎస్ సమావేశాల్లో ఈ చట్టం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.తల్లితండ్రులు తమ పిల్లలకు ఆస్తిని రాసిచ్చాక సరిగా చూసుకోని పక్షంలో ఆస్తిని తిరిగి పొందుటకు ఈ యాక్ట్ ద్వారా ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా అప్పీల్ చేసుకోవచ్చని, ఇందుకు మూడంచెల సిస్టమ్ ఉందని, ఎవరైనా ఇబ్బందులకు గురైతే అప్పీల్ చేయాలని, ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ యాక్ట్ అనేది ఎంతో మంచి యాక్ట్ అని ప్రతి చిన్న విషయానికి కూడా భయపడాల్సిన అవసరం లేదన్నారు.వయసు అనేది నంబర్ మాత్రమే అని, మీ సామర్థ్యాలతో మరింతగా ముందుకు వెళ్ళాలని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తి రాసిచ్చేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలని, ఆశ్రమంలోని వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలని, ప్రతిరోజూ నడక చేయాలని, యాక్టివ్ గా ఉండాలని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం – 2024 ప్రతిజ్ఞ చేయగా, ఆశ్రమంలోని వృద్ధులను, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులను సన్మానించారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 01 వరకు నిర్వహించిన ఐడిఓపి వీక్ కార్యక్రమాల్లో భాగంగా ఆశ్రమంలోని వృద్ధులకు ఆట పోటీలు ఏర్పాటు చేయగా, విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ జరిగింది. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, జెడ్పీ సీఈవో సరిత, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, డీఆర్డిఏ వసంత, జిల్లా వయవృద్ధుల కమిటీ సభ్యులు కన్నా పరశురాములు, కేథరిన్ హేమలత, మర్రి జనార్దన్ రెడ్డి, తెలంగాణ ఆల్ రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజయ్య, కార్యదర్శి రామస్వామి, సిడిపిఓలు ఫ్లోరెన్స్, రమాదేవి, వృద్ధాశ్రమం నిర్వాహకులు, సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన వేం నరేందర్ రెడ్డి



ఇనుగుర్తి, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండలానికి చెందిన జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరి బాబురావు భార్య రామతార(55) సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వారి స్వగృహానికి చేరుకొని మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శోక సంద్రంలో మునిగిన గుజ్జునూరి బాబురావు కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాయత్రి గ్రానైట్స్ కంపెనీ అధినేత వద్దిరాజు కిషన్,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,టిపిసిసి మెంబర్ ధస్రు నాయక్,కూరెల్లి సతీష్,గంజి రాజేందర్ రెడ్డి,గంజి శ్రీనివాస్ రెడ్డి,చిన్నాల కట్టయ్య ,దార్ల రామ్మూర్తి,జాటోత్ రాంజీ,పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన వడ్లకొండ మాజీ సర్పంచ్ రాజు యాదవ్



పర్వతగిరి (అక్టోబర్ 1 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన అలుగునూరి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన ఇల్లందుల అంకుష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఉప్పలయ్య, బైరి ఎల్లయ్య, దాడి సదానందం, బైరి వెంకన్న మరియు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీ చదువుల తల్లి సాత్వికకు ఆర్థిక సహాయం

### దాతలకు రుణపడి ఉంటాం : అబ్బు సతీష్



కన్నాయిగూడెం, అక్టోబర్ 01(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం బూటారం గ్రామంకు చెందిన కొడుమల సాత్విక జగపతి రావు. ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆకులవారి ఘణపురంలో పదో తరగతి వరకు చదివి, ఇంటర్ సీఓఈ భద్రాచలంలో పూర్తిచేసి, ఇటీవల జరిగిన నీట్ కౌన్సిలింగ్ లో డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ హైదరాబాద్ లో ఎంబీబీఎస్ లో సీట్ పొందింది. పేదింటి ఆదివాసీ చదువులతల్లి ఆర్థిక ఇబ్బందులతో తన కల సకారం కాదేమోనని బెంగతో బాధపడుతూ దాతలు సహాయం చేయగలరని వేడుకొగా, ముప్పనపల్లి సహాయ నిధి టీం దాతల సహాయంతో ఈరోజు బూటరం వెళ్లి సాత్వికకు 11వేల -రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు విజయ్, కిరణ్ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

### పంచాయతీ కార్యదర్శి కడారి ఉమేష్

నెల్లికుదురుఅక్టోబర్ 1 మేజర్ న్యూస్(సూర్య): గ్రామ పరిశుభ్రతలో నిరంతరం ముందుండి శ్రమించేది గ్రామపంచాయతీ సిబ్బంది అని పంచాయతీ కార్యదర్శి కడారి ఉమేష్ అన్నారు.మండలంలోనిబంజర గ్రామంలోస్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగాగ్రామంలో పరిశుభ్రత కోసం పాటుపడుతున్నగ్రామపంచాయతీ సిబ్బందికారోబార్ గుండెపాక నరసయ్య,సిబ్బంది ఇరుగు వీరయ్య,ములకలపల్లి నరసయ్యలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం ఉమేష్ మాట్లాడుతూ ఎవరుపని చేసినా చేయకపోయినా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పరిశుభ్రత పరిరక్షణ కొరకుఎల్లవేళలా ముందుంటారని కొనియాడారు.ఎలాంటి కష్ట సమయంలోనైనాముందుఉండేది గ్రామ పంచాయతీ సిబ్బందేఅని అన్నారు.ఈ కార్యక్రమంలోహెచ్ఎం వెంకటేశ్వర్లు,మాజీసర్పంచ్ బోడ నరసయ్య,కోట ఉపేందర్,మాజీ ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్,తదితరులు ఉన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబురాలు



హసన్ పర్తి, అక్టోబర్ 01, సూర్య మేజర్ న్యూస్: హసన్ పర్తి మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ, దసరా సంబురాలను విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి ఘనంగా జరుపుకున్నారు. పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థినిలు వివిధ రకాల పూలను సేకరించి, రంగురంగులతో బతుకమ్మలను స్వయంగా పేర్చారు. చిన్న పిల్లలు సైతం రంగురంగుల దుస్తులను ధరించి కోలాటాలతో పాఠశాలలో పండుగ వాతావరణం సృష్టించారు. చిన్న పిల్లలను అందంగా అలంకరించి వారి తల్లులు సైతం వేడుకల్లో పాల్గొనడం జరిగింది. రెండు గంటల పాటు బతుకమ్మ పాటలతో విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ, సంస్కృతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి బతుకమ్మ సంబరాలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ మహిళలకు ఎంతో గౌరవ ప్రతిష్టలను తీసుకొచ్చే బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులపాటు సంతోషాలతో జరుపుకొని ఆనందాలను పంచుకోవాలని సూచించాడు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసి, రావణాసుధ దహన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం కల్పనా రెడ్డి ,గడ్డం వెంకటేశ్వర్లు, గంజి బద్రి నారాయణరెడ్డి, ఎలుక రాజు సధానందం, పాఠశాల బృందం విజయ రాణి, అంజద్, రవి నాయర్, భయ్యా సదానందం, ప్రత్యూష, విజిత, అనురాధ, సంధ్యారాణి, రజని, కీర్తన, స్వప్న, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీఎస్ ధర్మారం తండాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



కేసముద్రం,అక్టోబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, ధర్మారం తండ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి,పాఠశాల ఆవరణలో ఓ చోట పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడి కోలాటం వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగనబోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు డి. విజయ్ కుమార్,అంగన్ వాడీ టీచర్ బానోత్ పద్మ, ఆయా బానోత్ అరుణ తోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## భగత్ యూత్ అద్వర్యంలో బొడ్డెమ్మ వేడుకలు



తొర్రూరు అక్టోబర్ 01మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మున్సిపాలిటీ పరిధి లో అంగరంగ వైభవంగా ప్రతి రోజు మహిళ లు అధిక సంఖ్యలో పాల్గోని సప్రదాయ బద్దంగా భక్తితో గౌరమ్మ నీ కోలాటలతో పూజించడము జరుగుచున్నది. పోల్గొన్న మహిళలు పిచ్చమ్మ. సావిత్ర.చంద్రకళ. సరోజన . రాజమణి. శిరీష.రవళి.అనూష. సుప్రియ.శోభ.శైలజ. శోభ లావణ్య. మృధుల . శ్రీకళ. దానమ్మ. యాకమ్మ.సిరి. మొదలగు వారు. కమిటి సభలు. సత్తయ్య. సంపత్. అశోక్.రాజు. వినోద్. సందీప్. అనిల్. రాజు. వెంకటేష్. తధితరులు పాల్గొనడము జరిగినది.

## పేదలకు అండ ఎర్రజెండా స్ఫూర్తితో ఉద్యమించాలి

### సిపిఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్




మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్సిస్ట్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆకుల లక్ష్మయ్య కాలనీ ఐదవ శాఖ మహాసభ ఎండి ఇమామ్ అధ్యక్షతన జరిగాయి ఈ మాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో సిపిఎం పార్టీని వార్డు వార్డుల్లో బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజావ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అందుకు సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించవలసిందిగా కోరారు ముందుగా సిపిఎం పార్టీ అరుణాప తాకాన్ని సిపిఎం శాఖ నిర్మాణ బాధ్యుడు కుమ్మరి కుంట నాగన్న ఎగురవేశారు ఈ మధ్యకాలంలో అమరులైన వారికి రెండు నిమిషమూలు మౌనం పాటించి సంతాపాన్ని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాసు చర్చించారు నూతన కార్యదర్శిగాబోడ శంకర్ చిట్టి మల్ల ఉపేందర్ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న. శ్రీరాములు శాతక్క బాలు మోహన్ వెంకన్న పాషా రఘు కర్ణాకర్ మధు మలసూరు వెంకన్న.తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం

# వివరాలు పక్కాగా సేకరించాలి




**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి**

**రెండు పడక గదులు పంపిణీ చేయాలి**

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హన్మకొండ సూర్య ప్రతినిధి , అక్టోబర్ 1 మేజర్ న్యూస్: ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు,ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు.సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని,9వ తేదీ స్క్రూటినీ ఉంటుందని,10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు.ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు త్వరిత్తగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జిహెచ్ఎంసి కమీషనర్ అశ్విని తనాజీ వాకాడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### స్వచ్ఛభారత్ కార్యక్రమంలో

### వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు

వరంగల్ లీగల్ అక్టోబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు నిత్యం పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మల గీతాంబ అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని జిల్లా కోర్టు ఆవరణలో వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలను నిజం చేసి చూపించాలన్నారు. ఈ క్రమంలో జిల్లా కోర్టు ఆవరణలో చీపురు చేతబట్టి చెత్తా చెదారాన్ని న్యాయమూర్తులు తొలగించారు. కోర్టు సిబ్బంది ప్రతి ఒక్కరూ చెత్తను కోర్టు ఆవరణలో వేయకుండా జాగ్రత్త పడడమే కాకుండా ఇతరులు కూడా చెత్త వేయకుండా చూడాలని ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ చురుకైన భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం ప్రోగు చేసే చెత్తాచెదారాన్ని తొలగించడం, పారిశుధ్ధ్యంపైన దృష్టిని కేంద్రీకరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక అలవాటుగా మారాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కోర్టు ఆవరణలో, పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులను నివారించి, ప్రత్యామ్నాయంగా పేపర్ వస్తువులను గానీ, వేరేఇతర వస్తువులను గానీ ఉపయోగించాలని సూచించారు.ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తులు మనీషా శ్రావణ్ ఉన్నమ్, హనుమకొండ ప్రధాన జిల్లా కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి మొదటి, అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి బి అపర్ణ దేవి వరంగల్, హనుమకొండ జిల్లాల సీనియర్ సివిల్ న్యాయమూర్తులు యం.సాయికుమార్, జే ఉపేందర్ రావ్, ఇరు జిల్లాల మెజిస్ట్రేట్లు చండీశ్వరి దేవి, శాంతి సోనీ ,శ్రావణ స్వాతి, శశి, హనుమకొండ జిల్లా కోర్టు ఏవో రమాదేవి, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్, సంయుక్త కార్యదర్శి మంద విజేందర్ పటేల్ పలువురు జూనియర్, సీనియర్ ,మహిళ న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## యువత రక్తదానం చేయడం అభినందనీయం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి అక్టోబర్ 01, మెజర్ న్యూస్: ఆపదలో ఉన్నవారికి దాతలు రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ లో అహ్మదీయ, నేతాజీ యువ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఉపయోగపడే విధంగా యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చే విధంగా ప్రోత్సహించిన నిర్వాహకులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్థులకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాభై మంది యువకులు రక్తదానం చేసి రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, అహ్మదీయ యూత్ అసోసియేషన్ నాయకులు ఆసిఫ్, రెడ్ క్రాస్ ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ పై దుష్ప్రచారం మానుకోవాలి

### కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్




వరంగల్ లీగల్: అక్టోబర్ 1 :మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర మహిళ మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని, ఆమె జోలికి వస్తే సహించేది లేదని ఖబార్ధార్ బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు అంటూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్, లీగల్ సెల్ న్యాయవాదులు తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు నూలుతో తయారు చేసిన దండ వేసి వినతిపత్రం ఇస్తే, దానిని బీఆర్ఎస్ సోషల్ మీడియా వక్రీకరించి అసత్య ప్రచారాలు, తప్పుడు పోస్టింగ్లు పెట్టి అవమానించడం సిగ్గు చేటని ఒక అన్న చెల్లెల బంధానికి విలువలు తెలియక వ్యవహరించడం వారికీ మహిళలు పట్ల ఉన్న అభిప్రాయం వెల్లడవుతోందని, ఒక బి. సి సీనియర్ మంత్రి నిత్యం ప్రజలలో ఉండే మహిళ కొండా సురేఖ ను రాజకీయంగా ఎదుర్కోలేక బిఅరెస్ నాయకులు దిగజారి పోస్టింగ్ లు పెట్టడం దారునంఅని వెంటనే కే టి ఆర్, హరీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ముదసిర్ హహ్మద్ ఖయ్యుమ్, వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ గునిగంటి శ్రీనివాస్, కన్వీనర్ కొక్కొండ రమేష్, గంప వెంకట రమణ, గన్ను హరిహర కుమార్, ఇజ్జగిరి సురేష్, రోడ్ల అమృత రావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పెద్దలను గౌరవించడం పిల్లలకు చిన్న తనం నుంచే అలవాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 01 ,మేజర్ న్యూస్: పెద్దలను గౌరవించడం అనే సంస్కారాన్ని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుంచే అలవాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని,ముందుగా వారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఈ అవసానదశ తప్పని సరిగా వస్తుందని, పెద్దలను గౌరవించడం అనే సంస్కారాన్ని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు చిన్న తనం నుంచే అలవాటు చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో అన్ని అనుభవాలను చవిచూసిన మీ ఆలోచనలు అమూల్యమైనవని, మీలో ప్రభుత్వ ఉద్యోగులు ఉండవచ్చు, టీచర్లు కూడా ఉండి ఉంటారని అని,మీ ఆలోచనలు,మీ జీవిత అనుభవాలను ఈ తరం పిల్లలకు అవసరం అని పేర్కొన్నారు. ఉత్సవాంతులు మీలో ఎవరైనా ఉన్నట్లు ఐతే ప్రభుత్వ




పాఠశాలల పిల్లలకి మీ ఆలోచనలు,మీ సలహాలు ఎంతగానో అవసరం ఉన్నాయని, ఇందుకు అవకాశం కల్పించుట కు దిశ నిర్దేశం చేయుటకు విద్య శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయగలనని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, ప్రస్తుత పరిస్థితుల దృశ్య ప్రజావాణి లో వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులు దాదాపు గా వస్తున్నాయని అన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులపై నిర్లక్ష్యం చేసినట్లయితే అందుకు చట్టాలు ఉన్నాయని అవసాన దశలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అందుకు ట్రిబ్యునల్ అధికారిగా జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి వ్యవహరిస్తారని, ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ ల సమస్యల పరిష్కారానికి చట్టం ఉందని, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు ఆర్డీవో కి పూర్తి నిర్ణయం తీసుకునే అధికారం కలదని, ఈ మధ్య చాలా దరఖాస్తులు వచ్చాయని, వాటిని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి న్యాయం జరిగేలా చేయడం జరిగిందని తెలిపారు. ఇకముందు కూడా వృద్ధుల సమస్యల పైన వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ , పోలీసు యంత్రాంగం ,న్యాయ నిపుణులచే సమస్యలు త్వరగా పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సురేష్ మాట్లాడుతూ తల్లి తండ్రుల పోషణ ,సంరక్షణ చట్టం గురించి అవగాహన కల్పించారు. అలాగే సీనియర్ సిటిజన్స్ కి ఎలాంటి సహాయం కావాలన్నా తక్షణమే స్పందించి పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లలకు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసే ముందు లీగల్ గా చూసి చేయాలని, ఒకవేల పిల్లలకు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే గిఫ్ట్ డీడ్ మాత్రమే చేయాలనీ, సేల్ డీడ్ చేయవద్దని సూచించారు.జిల్లా వైద్య అధికారి వెంకటరమణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం పట్ల పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రోజు మెడిటేషన్ చేయాల్సిందిగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో అప్పుడప్పుడు సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. బ్రహ్మకుమారీస్ కల్పన సిస్టర్స్ మాట్లాడుతూ వయోవృద్ధులు వయస్సుతో సంబంధం



లేకుండా అన్ని పనులు చేసుకోవాలని, శారీరకంగా మానసికంగా కుమిలి పోకుండా ఉల్లాసంగా ఉండాలని సూచించారు. ఎల్లప్పుడూ నవ్వుతు ఉండటం వల్ల చాలా ఉత్సాహంగా ఉంటామని అందరూ కూడా అలాగే నవ్వుతు ఉండాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జె. హైమావతి మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్స్ కి సీనియర్ సిటిజెన్ కారడ్స్ ఇవ్వబడు తున్నాయని తెలిపారు. పిల్లలు సరిగ్గా చూసుకోని తల్లి తండ్రులు, వారి సమస్యలను మా దృష్టికి తీసుకోని రావాలని, వారికి కౌన్సిలింగ్ చేసి వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వయో వృద్ధులను ఇబ్బందులకు గురి చేసిన, తిట్టిన మరియు కొట్టిన వారికి చట్ట పరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్బంగా తెలిపారు. అలాగే నిరాశ్రయులు అయినా వారిని రెస్క్యూ చేసి ప్రాథమిక చికిత్స కల్పించి ఓల్ ఏజ్ హోమ్స్ లో పెట్టడం జరుగుతుందని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా ఓల్ ఏజ్ హోమ్స్ లో పలు క్రీడాలలో గెలుపొందిన వయోవృద్ధులకు బహుమతులు అందించారు. వయోవృద్ధులతో ప్రతిజ్ఞ చేపించి హాజరైన వయోవృద్ధులకు భోజన పాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాల్లో**


**(1 అర్బన్, 1 రూరల్) పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు**

**ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి**

**సజావుగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు**

**జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి**

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 1 (మేజర్ న్యూస్): ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్., అదనపు కలెక్టర్ లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి పాల్గొన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపై తదితర అంశాలను ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర వంటి 5 రాష్ట్రాల్లో పర్యటించి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయతీలు లేదా 1 గ్రామ పంచాయతీ, 1 డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని అక్టోబర్ 8న సాయంత్రం నాటికి పైలెట్ మోడ్ లో వచ్చిన సమస్యలను నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్




ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తులను డిస్పోస్ చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలని అన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్ గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని అన్నారు. అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్డిఓ, రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు సేకరణ పూర్తి కావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనీ సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబం వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుప వద్దని అన్నారు..ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోఎస్.డి.ఆర్.ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు, అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు, త్రాగునీటి పైప్లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కోసం జిల్లాలో ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అసెంబ్లీ నియోజకవర్గంలో కేటాయించిన బృందాలకు అవసరమైన అవగాహనను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటికి తిరిగి ఆఫ్ లైన్ లో పూర్తి వివరాలు సేకరించి సర్వే చేపట్టాలని, దీనికి తగిన విధంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద బిజెపి విధానాలను తిప్పి కొట్టాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 01. మేజర్ న్యూస్ సూర్య : మతోన్మాది బిజెపి విధానాలను తిప్పికొట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. భూపాలపల్లి మండల సిపిఎం పార్టీ పట్టణ జోన్స్ ప్రథమ మహాసభలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య జెండా ఆవిష్కరించి ప్రారంభించారు .ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ప్రజా ప్రయోజనాలకు, దేశా అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందనీ, బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు, ఆదివాసులు, కార్మికులు, పేద ప్రజలపై అమానుషమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రజలలో ప్రేరేపిస్తుందని మండిపడ్డారు. దేశ అభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టంచేస్తుందని, బిజెపి విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. యుపిఏ 2 గవర్నమెంట్ లో సిపిఎం పార్టీ కృషితో అటవీకుల చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి



కారణమైందని, ఉపాధి హామీ చట్టం ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళుతుండగా పనిగ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేద ప్రజల ఆకలిని తీర్చిందని అటువంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కోతలు విధిస్తూ పేద ప్రజల కడుపు కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ సభ్యులు ఆకుదారు రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, నూనెటి నరేష్, సినిమాల రవికుమార్ , ఎండి పెద్ద రజాక్, ఎండి చిన్న రజాక్, బి బిక్షపతి, ఓదెల్, విజయలక్ష్మి, రజిని, ఉష, రోజా, తదితరులు పాల్గొన్నారు.

### నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ ఈ బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభిస్తూ ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక విశిష్టత ఉందని అది బతుకమ్మ ద్వారానే తెలంగాణకు ఆ విశిష్టత కీర్తి రావడం జరిగిందని బతుకమ్మ చరిత్రను విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ , అధ్యాపకులు బి శ్రీనివాస్, డాక్టర్ వి సాంబశివరావు, డాక్టర్ మసూద్ అహ్మద్, డాక్టర్ ఏ.అన్నపూర్ణ, డాక్టర్ బి యం. వినోద్ కుమార్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ ఎన్ ప్రభావతి దేవి, డాక్టర్ పి ఉపేందర్, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్,ఆర్ పూజిత, , బి వంశీ, డి ఎస్ రామన్న,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ గా డాక్టర్: పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట అక్టోబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):పట్టణానికి చెందిన డాక్టర్ : పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ను ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడ పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజ్ సెప్టెంబర్ 29 న జరిగిన 159 వ కౌన్సిల్ మీటింగ్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్టెడ్ 2025 గా డాక్టర్ : పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ జనరల్ ఇసాక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 లో నర్సంపేటలో ఏర్పాటైన నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికై ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాల్లో మొక్కలు నాటడం, యోగ కార్యక్రమాలు , మహిళా దినోత్సవాలు, కంటి పరీక్షలు నిర్వహించడం, పేద పిల్లలకు కోవిడ్ సమయంలో ఇమ్యూనిటీ శక్తి కొరకు పండ్లను పంపిణీ,ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తూ, రెండు సంవత్సరాలు వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గా, రెండు సంవత్సరాలు వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సెక్రటరీగా చేశారన్నారు. ఈ సందర్భంగా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికలకు సహకరించిన దేశిని లక్ష్మీనారాయణ గౌడ్, తడక కుమారస్వామి గౌడ్, జంగా గోపాల్ రెడ్డి, చింతం సారంగపాణి, పచ్చిమట్ల ఎల్లగౌడ్, కూరాకుల భారతి, కస్తూరి రాజు లకు, తెలంగాణ రాష్ట్రంలోని 18 జిల్లాల వాకర్స్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులకు, కోశాధికారులకు, సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




## మంజునాథ వైన్స్ నిర్వాహకం

### ఐబి మందు అడిగినందుకు చితకబాదిన వైన్స్ సిబ్బంది

### అడ్డు పడిన విలేకరులను దుర్భాషలాడిన వైన్స్ సిబ్బంది



దంతాలపల్లి అక్టోబరు0 1(సూర్య మేజర్ న్యూస్): మహబూబాద్ జిల్లా దంతా లపల్లి మండలం మంజునాథ వైన్స్ సిబ్బంది అరాచకాలకు అడ్డు లేకుండా పోయింది. దంతాలపల్లి మండలంలో మంగళవారం సుమారు మూడు గంటల సమయంలో కొండ్రా లింగమూర్తి అనే వ్యక్తి ఐబి మందు అడగగా లేదనడంతో బెల్ట్ షాపులకు మామూలే తరలిస్తూ మేము అడుగుతే ఐబి లేదంటారు ఎందుకు అని ప్రశ్నించిన కొండ్ర లింగమూర్తిని బెల్ట్ షాపు సిబ్బంది అనిల్ మరో ఇద్దరు వ్యక్తులు షాపు ముందు చితకబాదారు.బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు మా ముందే బెల్ట్ షాపులకు ఇస్తూ మాకెందుకు ఇవ్వరు అంటూ ప్రశ్నించడంతో అనిల్ మరో ఇద్దరు వ్యక్తులు ఆ యువకుని మర్మంగాలపై తంతు చితకబాది. చంపే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వారించిన విలేకరులను దూషించి దుర్భాషలాడీన షాపు సిబ్బందిపై మరియు మంజునాథ వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. పోలీస్ స్టేషన్లో బాధితుల ఫిర్యాదు చేశారు. అనిల్ అనే మంజునాథ వైన్స్ సిబ్బంది గుండా నిజం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యత.



## విజ్ఞాన్ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు

ఇనుగుర్తి, అక్టోబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం నుండి పాఠశాలకు దసరా సెలవులు ఉండడంతో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు జరుపుకునే బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని ఒక్కరోజు ముందుగానే పాఠశాలలోని విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి ప్రీ బతుకమ్మ సెలబ్రేషన్స్ నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర చారి,చంద్రమోహన్,నిర్మల,నీరజ,అనిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు

### సెయింట్ థెరిస్సా పాఠశాలలో విద్యార్థుల కొలహాలు



ఆత్మకూర్ ,అక్టోబర్ 01, (సూర్య న్యూస్): బుధవారం నుండి తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు బతుకమ్మ, దసరా సెలవులు ప్రకటించింది. ఈ నేపథ్యంలో వివిధ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని మింటాయి. కాగా మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో విద్యార్థునిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా ఆటలు, పాటలు, కోలాటాలు వేసి బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాయ్, వైస్ ప్రిన్సిపాల్ రోస్ మీ, కరస్పాండెంట్ లిస్ మేరీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో బతుకమ్మ సంబరాలు

### ఆడి పాడిన ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు



చెన్నారావుపేట అక్టోబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి రంగురంగుల పూలను సేకరించి అందమైన బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలను పాడుతూ ఆడి పాడారు. ఈ సందర్భంగా కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి మాట్లాడారు. విద్యార్థినిలు తెలంగాణలో ఉన్న సంస్కృతి, సాంప్రదాయాలను ఎప్పటికి మర్చిపోవద్దని అలాగే ప్రతి ఒక్కరూ మన తెలుగు పండుగలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు తేజస్విని, షాహిన, రజని,రజిత, పల్లవి, రాజ్యలక్ష్మి,యశోద, సుజాత, ఉమ, కవిత, కమల, సుమలత, డి.రజిత, స్వప్న, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం విడకపోతే ఊరుకోను

### ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే సహించనని హెచ్చరించారు

### ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

### మున్సిపాల్ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో లోకల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మున్సిపల్ కార్యాలయం విధివిధానాలు, అస్తవ్యస్తమైన నా పరిణామాలు,అధికారులు మారాలి లేదు అంటే మాత్రం చర్యలు వేరే విధంగా ఉంటాయన్నారు, వారి యొక్క వైఖరి మార్చుకోవాలన్నారు, పత్తిపాక కు వెళ్లే రోడ్డును త్వరత గదిలోనే పూర్తి చేయండి అధికారులు సమన్వయంతో పని చేయండి ఒకరి ఇద్దరి కోసం ప్రజలను వారి ప్రయాణాన్ని ఇబ్బందులకు గురిచెయ్యడం సరికాదు ఇంట్లో కూర్చొని ఆధికారలు పని చేయవద్దు, అలానే చేస్తామంటే మాత్రం వారిని, పర్మినెంట్ గా ఇంట్లోనే కూర్చునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు
పట్టణంలో కరెంటు సమస్య పట్ల ట్రాన్స్ కో ఆధికారులు నిర్లక్ష్యం తీరు పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం.ఇది పేదల ప్రభుత్వంప్రతి పేదవాడకి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం నియోజకవర్గంలో 3500 ఇల్లు వస్తాయి అర్హులైన ప్రతి నిరుపేద వాడికి ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చే బాధ్యత నాది,ఆర్ధరాత్రి కూడ కరెంటు విషయంలో నాకు ఫోన్ లు వస్తున్నాయి, కరెంటు అధికారులు ఆదమరిస్తే మాత్రం వారి పైన వేటు తప్పదు ఫోన్లకు స్పందించని కిందిస్థాయి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయండి, కరెంట్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిన బద్నాం చేసిన సహించనని హెచ్చరించారు ఆధికారులు ఎవరు కూడ ప్రభుత్వాన్ని బద్నాం చేయవద్దు, అధికారులకు ప్రాధాన్యత గౌరవిస్తున్నామని దానిని చనువుగా తీసుకొని విధులకు రాకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయి, కచ్చితంగా వారి పైన సస్పెన్షన్ వేటువేసి తీరుతానన్నారు, అధికారులు ఏమైతుందో లే అని ఆలోచిస్తే మాత్రం వారిని విధుల నుండి బహిష్కరించడం తథ్యం అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్లు చైర్మన్ ,వైస్ చైర్మన్ ,ఫ్లోర్ లీడర్లు, మున్సిపల్ అధికారులు ఇలాగే కరెంట్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు రెవెన్యూ అధికారులు కో ఆప్షన్ మేంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఏ తెలుగు విభాగంలో ప్రథమ స్థానంకైవసం చేసుకున్న బండారి నరేష్

### బండారి నరేష్ సత్కరించినహెచ్ఎం పద్మావతి

నెల్లికుదురు అక్టోబర్ 1 మేజర్ న్యూస్(సూర్య) : తెలంగాణ ప్రభుత్వం వెల్వరించిన 2024 డిఎస్సిఫలితాలలోఎస్ ఏ తెలుగు విభాగంలో బండారి నరేష్ ప్రథమ స్థానంలో గెలుపొందడం చాలా సంతోషకరమైన ఎంపియుపిఎస్ పాఠశాల హెచ్ఎం కే పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోనినరసింహులగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బండారి నరేష్ డీఎస్సీలోప్రథమ స్థానంగెలు పొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకే పద్మావతిఉపాధ్యాయులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ నిరంతర శ్రమతో ఎన్ని ఆటంకాలు వచ్చినావెనుకడుగు వేయకుండా ఆత్మవిశ్వాసంతోముందుకెళ్లి విజయం సాధించాడని అన్నారు.పాఠశాల విద్యార్థులందరికీ నరేష్ విజయం ఆదర్శంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు హరినాథ్, శ్రీనివాస్, సుకన్య, రమేష్, వీరేందర్,సంఘ శ్రీనివాస్,సయ్యద్,మమత తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో వయోవృద్ధులను గౌరవించాలి

### చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్



చెన్నారావుపేట అక్టోబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): సమాజంలో వయోవృద్ధులను చిన్నచూపు చూడకుండా గౌరవించాలని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో నల్ల శ్రీవాణిలు అన్నారు. మంగళవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పెద్దలు ఇంటికి మామిడి తోరణాల లాంటి వారని పెద్దలు ఉన్న ఇల్లు శుభ గృహం అని అన్నారు. పెద్దలను రక్షించుటలో ప్రభుత్వపరంగా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వయో వృద్ధులకు ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని తీసుకువస్తే వెంటనే తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే కన్న పిల్లల చేతిలో పూర్తి ఆస్తులను అప్పజెప్పకుండా కొంతమేర మీ వద్ద ఆస్తి నగదు చేతిలో ఉండేట్టుగా చూసుకుంటే మీకు జీవితం ఎంతో భరోసాను ఇస్తుందన్నారు. కన్నపిల్లల విషయంలో జోక్యం చేసుకోకుండా ఉండడమే మంచిదని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ వయోవృద్ధుల సంఘం 2007లో చట్టబద్ధమైందని తెలిపారు. ఇప్పుడు భారతదేశంలో 11 శాతం గా ఉన్నటువంటి వృద్ధులు 2 వేల 100 సంవత్సరానికి అది 25 శాతంగా పెరుగవచ్చన్నారు. మన సంఘం రిజిస్ట్రేషన్ కూడా అయిందని తెలిపారు. అలాగే డీకే సెంటర్ తప్పనిసరి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ వయోజనుల పట్ల మేము చట్టపరమైన రక్షణ కల్పిస్తానని సభాముఖంగా తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి, కవి ములుక సాంబయ్య మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఏర్పడి ఆరు నెలలు అవుతుందని దీనిలో సభ్యులు 120 మంది ఉన్నారని ఈరోజు 50 కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కోశాధికారి వరంగంటి కుమారస్వామి వయోవృద్ధుల ప్రాముఖ్యతను దీనికి సంబంధించిన చట్టాలను హక్కులను విధివిధానాలను వివరించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వయవృద్ధుల సంఘానికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సంఘానికి ఒక వేదికను ఏర్పరచుటకు తన సొంత ఖర్చులతో గదిని నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు సలేంద్ర భాగయ్య, కేతిడి సమ్మిరెడ్డి, తోట ఆనందం, నాంపల్లి చంద్రయ్య, వనపర్తి కొమురయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగంటి మల్లయ్య, పత్తి సంజీవరెడ్డి, ముత్యం సాంబయ్య, గట్ల కృష్ణయ్య, కంది నారాయణరెడ్డి, తోట ఆనందం, పరకాల కొమురయ్య, ధోనికల వీరయ్య, సాదు మధుసూదన్ రెడ్డి, కోరె కట్టయ్య, తాళ్లపల్లి కొమ్మాలు, అడప సత్తయ్య, సిద్ధ కుమారస్వామి, పాల్గొన్నారు.

## గ్రామాల్లో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



చెన్నారావుపేట అక్టోబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో నేడు బుధవారం బతుకమ్మ సంబరాలలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లను పూర్తి చేశారు. చెన్నారావుపేట, కోనాపురం, ఉప్పరపల్లి, జల్లి, పాపయ్యపేట, పాత మగ్ధుంపురం, లింగగిరి, అమీనాబాద్, లింగాపురం, ఖాదర్ పేట, ఎల్లాయగూడెం, భోజేర్వు, తిమ్మరాయిని పహాడ్ తదితర గ్రామాలలోని పోచమ్మ, శివాలయాల వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లను చేయించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద గ్రామ స్పెషల్ ఆఫీసర్, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో మహిళలు, యువతులు బతుకమ్మ వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

# హలో మాదిగ చలో నిదానపురం




### దళితులు భూవివాదంలో ఘర్షణ

### -జెండాలు గుంజి మహిళలపై దాడి చేయడంతో ఘర్షణ

### - పోలీసులు రావడంతో సద్దుమణిగిన గొడవ



దంతాలపల్లి అక్టోబర్01(సూర్యమేజర్ న్యూస్) మండలం నిదానపురం గ్రామంలో దళితుల భూములను కొందరు గుంజుకుంటున్నారని అంశంపై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హలో మాదిగ చలో నిదానపురం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలు మండలాల నుండి కార్యకర్తలతో నిదానపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు నిరసన వ్యక్తం చేస్తుండగా విషయంపై ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య ఆధ్వర్యంలో నిదానపురం అటు భూమి వద్ద నిరసన వ్యక్తం చేసి వస్తున్న క్రమంలో కొంతమంది వ్యక్తులు బీసీలు కలిసి ఆ నిరసన చేస్తున్న భూమి వద్దకు వచ్చి జెండాలు పీకడం,మహాలలపై చేయు చేసుకోవడంతో ఘర్షణ చోటుచేసుకుంది మహిళలపై చేసేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది ఇటి కార్యక్రమంలో భూమి దగ్గర నిరసన వ్యక్తం చేస్తుండగా మహిళలపై దాడి చేయడంతో గొడవ ఉదృతంగా మారింది ఈ లోగా దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు సిబ్బంది అక్కడికి చేరుకొని అట్టి ఘర్షను ఇరువర్గాలను చల్ల చదరం చేయడం జరిగింది అక్కడి నుండి ఇరు వర్గాలు వెళ్లడంతో ఘర్షణ సద్దు మనిగింది,విషయంపై ఎస్సైవిచారణ చేపట్టి ఫిర్యాదులను తీసుకొని చట్టపరమైన చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ జిల్లా నాయకులు మిడతపల్లి వెంకన్న ప్రవీణ్ మహిళా సంఘం నాయకురాలు రజియా తదితరులు పాల్గొన్నారు

# మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ జీవన శైలీ మార్చుకోవాలి







### వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ 14567


### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్1,మేజర్ న్యూస్(సూర్య): మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయో వృద్ధులు) వీలుంటే తమ జీవనశైలిని మార్చుకోవాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయోవృద్ధులు) తమ జీవన శైలిని మార్చుకోవాలన్నారు, స్మార్ట్ ఫోన్, కంప్యూటర్, ల్యాప్టాప్, తదితర ఆన్లైన్ సేవలు వినియోగించుకుంటే తమ పని తాము చేసుకున్నట్లు ఉంటుందని వీలున్న వయోవృద్ధులు సేవలనువినియోగించుకోవాలన్నారు,ప్రతి ఒక్కరూ సీనియర్ సిటిజన్స్ లను గౌరవించాలని, వారి ద్వారానే మనందరం ప్రస్తుతం ఉన్నామని తెలిపారు.సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారిని సన్మానించామ్మన్నారు, వారి గౌరవార్థం ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు.వయోవృద్ధులకు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ 14567 కు కాల్ చెయ్యాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, జడ్పీ సీఈవో నర్మద, అడిషనల్ డిఆర్డిఓ శాంతి కుమారి, సిడిపిఓలు శిరీష, కమల, విజయలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మి, సంబధిత శాఖల సిబ్బంది చంద్ర శేఖర్, సాగంగం, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు




కాటారం, అక్టోబర్ 01, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అలరించాయి. ప్రిన్సిపాల్ జనగామ కృషిత, విద్యార్థులు ప్రత్యేకంగా రంగు రంగు పూలను తీసుకువచ్చి బతుకమ్మలను తయారుచేసి నృత్యాలు చేస్తూ.. పాటలు పాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు మాట్లాడుతూ పండుగలు మాత సామరస్యానికి ప్రతికలని , ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగు రంగు పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి చిహ్నామని తొమ్మిది రోజుల పూల సంబరం తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచేదే బతుకమ్మ పండుగ అని అన్నారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ బతుకమ్మలను, సాంస్కృతి కార్యక్రమాల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## యాదవులకు మార్గ దర్శకులు కూరాకుల నాగ భూషణం యాదవ్

### యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బోల్ల చంద్ర మౌళి యాదవ్

కాశిబుగ్గ, అక్టోబర్ 01,(మేజర్ న్యూస్) : వరంగల్ జిల్లా కేంద్రం కాశీ బుగ్గలో యాదవ ముఖ్యనాయకుల సమా వేశంలో బోల్ల చంద్రమౌళి యాదవ్ మాట్లాడుతు రాష్ట్రంలో యాదవులు గొర్రెలు మేకలు గేదెలు పెంచుతూ సమాజానికి దూరంగా ఉంటూనే సమాజానికి పాలు పెరుగు మాంసం అందిస్తూ సేవలు అందిస్తూ విద్య ఉద్యోగాలు రాజకీయాలకు దూరంగా ఉండటం మంచిది కాదు అని భావించిన నాగ భూషణం యాదవ్ విద్య ద్వారానే సామాజిక జ్ఞానం అందుతుంది అని భావించి భావితరాల భవిషత్తు కోసం ఖమ్మం యాదవ యువత కోసం యాదవ భవన్ నిర్మించి పేద కుటుంబాల విద్యార్థులు చదువు కోవడానికి. ఉచితంగా హాస్టల్ వసతి గ్రంధాలయం ఏర్పాటుచేసి భావితరాల యాదవ విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలు చేసిన మార్గ దర్శకులు కూ రాకుల నాగభూషణం యాదవ్అని బొల్ల చంద్ర మౌళి యాదవ్ కొనియాడారు. నాగ భూషణం యాదవ్ నిర్మించిన యాదవ భవనంను చూసి కొంత మంది మేధావులు ఆశ్చర్యపోయారు. వరంగల్లో 11 ఏళ్లు దాటిన యాదవ హాస్టల్ కోసం కార్యాచరణ అమలు చేయక పోవడమే కాకుండా యాదవ మేధావి నంటూ యాదవులను మోసం చేయడం దుర్మార్గమైన చర్య గా అభివర్ణించారు. ఇప్పటికైనా ట్రస్ట్ చైర్మన్ మేధావి నని చెప్పు కూనే వ్యక్తులు యాదవ భవన్ నిర్మించి కూరాకుల నాగ భూషణం యాదవ్ ను ఆదర్శం గా తీసుకోవాలని వారు కోరారు.



## జోజిపేట నారాయణ తండా మాజీ సర్పంచ్ కు పితృవియోగం

### నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట అక్టోబర్ 1 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జోజిపేట నారాయణ తండా మాజీ సర్పంచ్ అంద్ర విజయ రాణిబాలజోజికి పితృవియోగం కలిగింది. ఆమె తండ్రి కొండవీటి శౌరయ్య (80) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. అతని మృతదేహం పై బిఆర్ఎస్ మండల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మంగళవారం అంతక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, సర్పంచుల ఫోరం మాజీ కార్యదర్శి అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, పుట్టి సుందర్ రాజు, చీర కుమారస్వామి, పెంతల బుచ్చిరెడ్డి, సింగిరెడ్డి మల్లయ్య, కూస రాజయ్య, నరంశెట్టి రాజు, గ్రామ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్యం



టేకుమట్ల అక్టోబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: పరిసరాల పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని జిల్లా న్యాయ సేవాదికార సంస్థ టేకుమట్ల మండల పారా లీగల్ వాలంటీర్ అంబాల రమేష్, టేకుమట్ల పంచాయతీ కార్యదర్శి అడగాని సాంబశివుడు అన్నారు. మంగళవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా వారు టేకుమట్ల మండల కేంద్రంలోని పలు కాలనీలో ఉన్న చెత్త చెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలలో వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం అని పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అని వారు అన్నారు. పరిశుభ్రత మన ఇంటి నుండే మొదలు కావాలని తద్వారా దేశం మొత్తం శుభ్రంగా ఐతుందని, అందుకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాంబశివుడు గ్రామపంచాయతీ సిబ్బంది మేకల అశోక్,ఎరవెల్లి రమణయ్య,కొంద్ర సంజీవయ్య, నిమ్మల బాలయ్య గ్రామస్తులు తుమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది



మరిపెడ,అక్టోబర్ 01,మేజర్ న్యూస్(సూర్య):భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రం పూలను పూజించే గొప్ప సంస్కృతిని కలిగి ఉన్నదని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు. పాఠశాలలోఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు.ప్రకృతిని,సంస్కృతి సంప్రదాయాలను పూజించే రాష్ట్రం తెలంగాణది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్ ,కవిత, ఆదిలక్ష్మి విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఎల్.బి కళాశాలలో బతుకమ్మ సంబరాలు



వరంగల్ అక్టోబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య)మంగళవారం ములుగు రోడ్ వద్దనున్న లాల్ బహదూర్ కలశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ అరుణ డిహెచ్ రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థులు రంగు, రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆటాపాటలతో సందడిచేశారు.బతుకమ్మ వేడుకలకు కాకతీయ యూనివర్సిటీ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుమల దేవి ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా నిలిచేది బతు కమ్మ పండుగని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను కళాశాలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారని, ప్రతి సంవత్సరం ఇలా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఏ రాఘవేందర్ రెడ్డి ,హింగే రాజేశ్వర్ రావు , ఉమ్మగౌని శ్రీనివాస్ గౌడ్, అధ్యాపక,అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం పాటుపడుతాం

### రామాలయం నూతన కమిటీ చైర్మన్గా అలువాల శ్రీనివాస్



ఏటూరునాగారం, అక్టోబర్01(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని శ్రీసీతారామచం ద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం పాటుపడుతామని, ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్, పాలక వర్గ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రామాలయంలో నూతన కమిటీ ప్రజల సమక్షంలో జరిగింది. గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రహారి, యగ్ణశాల, ఫంక్షన్హాల్ నిర్మాణం పనులు చేపట్టడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.అలాగే ఉపాధ్యక్షులు ధన్నపునేని కిరణ్, చెన్న రాంబాబు, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గడ్డం వినయ్, కోశాధికారి తాడూరి దీనబంధవస్వామి, ప్రచార కార్యదర్శులు పెండ్యాల సంతోష్, సహాయ ప్రచార కార్యదర్శిగా సిసింద్రి, సంస్కృతి కార్యదర్శులుగా బాల్య ప్రసాద్, బాలజీ బ్రహ్మాం, ఇర్సవడ్ల భిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా మామిడి రాంబాబు, సర్వ అక్షిత్కుమార్, గడ్డం మహేష్, బట్టు రమేష్, అంగాల వీరన్న, వెలకంటి శ్రీనివాస్, గడ్డం కొండల్, దాసరి కృష్ణ, కందగట్ల రమేష్, కోట శ్రీనివాస్, పిట్టల శివుడు, మెర్గు వెంకటేష్, మాదరి మధు, గడదాసు శివలను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా కాకులమర్రి చక్రధర్రావు, ఇర్సవడ్ల వెంకన్న, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి, నూక ప్రభాకర్, పోగుల లక్ష్మీనారాయణ, నూతి రమేష్, గుడ్ల దేవేందర్, చిప్ప అశోక్, పర్వతాల లాలయ్య, మోడెం రమేష్, సప్పిడి రాము, పొలినేని సంపత్రావు, దొడ్డ సాంబయ్య, సరికొప్పుల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నరేందర్, శ్రీనివాస్, రాజేష్, సతీష్, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.మీడియా ప్రతినిధి అయిన చైర్మన్ అలువాల శ్రీనివాస్ కు,కమిటీకి పాత్రికేయులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

నెక్కొండ, అక్టోబర్ 01: నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల లో మంగళవారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. పూలనే దేవతగా పూజించే పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.. రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పద్దతిలో బతుకమ్మ పాటలను పిల్లలు ఆలపించారు.సంప్రదాయం





ఉట్టిపడే వేశాధారణ తో విద్యార్థులు బతుకమ్మలను అలంకరించి అడిపాడారు. ఉపాధ్యాయులు తొమ్మిది రోజులపాటు సాగే బతుకమ్మ విశిష్టతను చెప్పారు. ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు సాగే తెలంగాణ పండుగను కన్నులకు కట్టినట్లు చూపించారు. కార్యక్రమం లో కరెస్పాండంట్ మురళీధర్ ,ప్రిన్సిపాల్ కల్పన , డైరెక్టర్ విశాలాక్ష్మి తో పాటు ఉపాధ్యాయునులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలు రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): హైద్రాబాద్ భాగ్ లింగంపల్లి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మంగళవారం రోజున ముంజాల రాజేందర్ గౌడ్ కి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు, ఆ బాధ్యత తో పాటుగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ఇంచార్జ్ గా బాధ్యత ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం లో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమ కారుడిగా తెలంగాణ జేఏసీ లో పనిచేసిన యువకుడు ఉత్సాహ వంతుడు 'ముంజల రాజేందర్ గౌడ్ కిరాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించి బీసీల అభ్యున్నతి మరియు బీసీల రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాసు సురేష్ నాయకత్వం లో బీసీల రాజ్యం కోసం పనిచేయడం మాలాంటి యువకులకు ఉత్సహవంతమైన విషయం అని అన్నారని నా బహుజన జాతులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా వెనుక కు నెట్టేయా బడ్డారని నా బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని, చట్ట సభలాల్లో రాజకీయ రాజకీయ రిజర్వేషన్లు, మీ మెంతో మాకు అంత వాటా అనే నేనందం తో ముందుకు పోతామని , మా లాంటి బీసీ యువకులు రెడ్ల, వెలమల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాసు సురేష్ నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లాల వారీగా కమిటీలు వేస్తూ రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లో భారీ బహిరగసభ ఏర్పాటు చేసి బీసీల రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం అన్నారు. తనను ప్రోత్సహించిన బీసీ ఉద్యమ నాయకుడు ఊరుగొండ శివ, మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, వరంగల్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వల్లే శ్రీనివాస్ యాదవ్,



తెలంగాణ ఉద్యమ కారుడు,తెలంగాణ కొమురన్న, జ్యోతి రావు పూలె రాష్ట్ర అధ్యక్షులు కేడలా ప్రసాద్, ఎల్ ఇండియా ఓబీసీ జాక్ జాతీయ అధ్యక్షులు సాయిని నరేందర్, రజక రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న. గౌడ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సమ్మెట వెంకన్న, బీసీ నాయకులు మారబోయినా వీరన్న, మోకు దెబ్బమహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేన గౌడ్, లింగాల వీరబాద్రం గౌడ్, మద్యల శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శేఖర్ గౌడ్ నర్సంపేట జేఏసీ కన్వీనర్ కెల్లపు విష్ణు మూర్తి ఓయూ జేఏసీ కన్వీనర్ కోరే కుమారస్వామి, సామజిక మేధావి లొంకా అశోక్, కురుమ సంఘం జిల్లా నాయకులు కుండే ప్రభాకర్, ఖమ్మం బహుజన సభ రాష్ట్ర నాయకులు పడుకంటి రాంబాబు నన్ను ఎంతో ప్రోత్సహించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

### సిపిఎం జిల్లాకార్యదర్శి కామ్రేడ్ సీహెచ్ రంగయ్య

నర్సంపేట అక్టోబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):ఎన్నికల్లో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి హెచ్ రంగయ్య డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని లక్నెపెల్లి రామవరం లలో గ్రామ మహాసభలు కార్యదర్శి కామ్రేడ్ కత్తి పెద్ద కట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గమని, మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు, మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, నియంతృత్వ పాలన తీసుక రావడానికి బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడం లో నిర్లక్షం చేస్తున్నదని, ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు,ఇతరహామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని



పిలుపు ఇచ్చారు. ఈ మహాసభలో కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఈసంపెల్లి బాబు, కామ్రేడ్ భూక్యా సమ్మయ్య, కామ్రేడ్ కోరబోయినా కుమారస్వామి , కతెబ్, రాజులపాతి సూరయ్య, కమతం వెంకటేశ్వర్లు , రెండు గ్రామాలకు చెందిన పార్టీ సభ్యులు పాల్గొన్నారు .